కథ

# సంసార వనం

శివల పద్మ

ఫోన్‌రింగ్ అయిన శబ్దం కాగానే వంటింట్లో హడావుడిగా పనులు ముగించుకుంటున్న సుధ డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చి ఫోన్ చేసుకుంది.

"హలో.."

"హలో..సుధా! నేను.."

"ఆ..పిన్నీ! ఎలా ఉన్నావు? ఎక్కడ్నుంచి?"

"మీ ఊర్నించే..తిన్నగా ట్రెయిన్‌లో దిగిపోయాను కానీ ఇప్పుడే గుర్తువచ్చింది నువ్వింట్లో ఉండవని"

"వాట్ సర్‌ప్రైజ్! నేను ఆఫీస్‌కి బయల్దేరుతున్నాను పిన్నీ! కీస్ ఎదురింట్లో ఇస్తాను. ఇప్పటికే టైమ్ అయిపోయింది. నీకోసం టిఫిన్ కాఫీ రెడీగా ఉంచుతాను. స్నానం చేసి టిఫిన్ చేసి రిలాక్స్ అవ్వు. వంట కూడా అయిపోయింది. మధ్యాహ్నం నీ టైమ్‌కి నువ్వు భోజనం చేసెయ్యి. మా కోసం ఎదురు చూడకు. నేను సాయంత్రం సిక్స్ అవుతూనే వచ్చేస్తాను. ఫిల్టర్‌లో డికాక్షన్ ఉంది. సాయంకాలం కాఫీ కోసం సరేనా..బై..." చెప్పాల్సినవి నాలుగు గడగడా వల్లించేస్తుంటే దేవకికి ఏం చెప్పాలో అర్థం కాలేదు.

"సరే.." అంది అయోమయంగా.

ఆటోలో ఇల్లు చేరుకుని సుధ వాళ్ళ ఫ్లాట్‌కి ఎదురుగా ఉన్న వారి కాలింగ్ బెల్ కొట్టింది.

తలుపు తీసిన ఆమె దేవకిని గుర్తుపట్టి స్నేహపూర్వకంగా నవ్వింది.

"బాగున్నారా ఆంటీ! సుధకి తెలియదా మీరు వస్తున్నట్లు? లోపలికి రండి" ఆహ్వానిస్తూ అంది.

"లేదమ్మా! ఇప్పుడే ఫోన్ చేసాను" అంటూ అక్కడ పడుకున్న నిఖిల్‌ని చూసి చకితురాలైంది.

"ఇదేమిటమ్మా వీడిక్కడున్నాడు?" ఆశ్చర్యంగా అడుగుతూ దగ్గరగా వెళ్ళింది.

"నిఖిల్‌కి హైఫీవరుంది ఆంటీ! ఇంట్లో ఎవ్వరూ లేరని సుధ వీడిని ఇక్కడుంచి వెళ్ళింది. అందుకే స్కూల్‌కి కూడా వెళ్ళలేదు"

దేవకి వంగి అతడి నుదుటిపై చేయి వేసి చూసింది. చురుక్కుమంది ఒక్కసారి!

"అరె..జ్వరం చాలానే ఉందే..మందేం వేసింది?"

"ఉదయం..ఒక క్రోసిన్ వేసింది. మధ్యాహ్నం ఇంకొకటి వేయాలి. ఏమీ తినడం లేదు, తాగడం లేదు. ఏదిచ్చినా మొండికేస్తున్నాడు"

"డాక్టర్ దగ్గరికి వెళ్ళలేదా?"

"లేదు ఆంటీ! నిన్న సుధ వచ్చేసరికి లేట్ అయింది. ఇవాళ సాయంత్రం తీసుకు వెళ్తానంది"

"సెక్యూరిటీ వాళ్ళకి ఫోన్ చేసి ఒక ఆటో పిలిపించమ్మా"

"ఆంటీ! మీరిప్పుడే వచ్చారు.."

"ఫర్వాలేదు. క్లినిక్ ఇక్కడేగా..ఒక్కసారి చూపించి తీసుకువస్తాను. లగేజ్ ఇక్కడే ఉండనీ..నేను తర్వాత తీసుకొంటాను" నెమ్మదిగా నిఖిల్‌ని లేపి కూర్చోబెట్టింది దేవకి.

కళ్ళు తెరచి దేవకిని గుర్తుపట్టి నీరసంగా నవ్వాడు వాడు.

"ఏరా నాన్నా! ఎలా ఉంది?" లాలనగా అడిగింది దేవకి.

"చాలా నీరసంగా ఉంది అమ్మమ్మా!"

"ఒక్కసారి డాక్టర్ దగ్గరికి వెళ్ళొద్దామా?"

సరే అన్నట్లు తల ఊపాడు.

ఆ అమ్మాయి సహాయంతో వాడిని లిఫ్ట్ వరకూ తెచ్చింది.

అలాగే జాగ్రత్తగా ఆటోలో కూర్చోబెట్టి వెనక లైన్‌లో ఉన్న డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళింది.

డాక్టర్ చెక్ చేసి వైరల్ ఫీవర్ అని చెప్పి మందులు రాసిచ్చాడు.

మందులు, దాంతోపాటే ఒక బ్రెడ్ రెండు మూడు కమలాపళ్ళు కొనుక్కుని ఇంటికి తీసుకువచ్చింది.

తాళం తీసి వాడిని బెడ్ రూమ్‌లో పడుకోబెట్టింది.

కప్పుడు పాలు వేడి చేసి ఇచ్చి మందు వేసింది.

వాడు కాస్త నిద్రలోకి జారగానే దుప్పటి కప్పి కిచెన్‌లోనికి వచ్చింది.

కిచెన్ అంతా అడవిలా ఉంది.

తాగేసిన కాఫీ గ్లాసులు, కప్పు టీతో టీ గిన్నె, కూరలు తరిగిన చోటే కత్తిపీట, నిండా మరకలతో గ్యాస్ స్టౌ..

చిన్నగా నిట్టూర్చి అవన్నీ సరిగ్గా సర్ది కిచెన్ క్లీనర్‌తో ప్లాట్‌ఫామ్ తుడిచి బయటికి వచ్చింది. కాస్తంత అలసటగా అన్పించి ముందు స్నానం చేసాకే కాఫీ సంగతి ఆలోచించవచ్చు అని స్నానం చేసి వచ్చింది.

పిల్లల రూమ్‌లోకి తొంగి చూస్తే నిఖిల్ నిద్రపోతున్నాడు.

మధ్యాహ్నం అయ్యాక బ్రెడ్ కాల్చి పాలల్లో ముంచి వాడికి తినిపించింది.

ఆరుంపావు అవుతుండగా సుధ వచ్చింది.

పిన్నతల్లిని ఆప్యాయంగా అల్లుకుపోయింది. "ఎన్ని రోజులో అయిపోయింది నిన్ను చూసి" అంటూ.

అలసటతో వాడిన ముఖం, కాస్త చిక్కిన శరీరం..కాంతి తగ్గిన కళ్ళు.

"ఇలా తయారయ్యావేంటే...సరిగ్గా తిండి తినడం లేదా? వయస్సు కన్నా ముందు వార్ధక్యం వస్తుంది ఇలా అయితే" మందలింపుగా అంది దేవకి.

"వస్తుందేమిటి? ఎప్పుడో వచ్చేసింది. ఇప్పుడు నువ్వు నేనూ ఒకటే" నవ్వుతూ అంది సుధ.

"చాల్లే..ఇదంతా ఉద్యోగం ప్రభావమే?"

"ఒక విధంగా అంతే.."

"అసలు నాకు తెలియక అడుగుతాను. నీకు ఉద్యోగం ఎందుకే?"

"కారు తీస్కున్నాం కదా పిన్నీ! ప్రతి నెలా పధ్నాలుగు వేలు ఇన్‌స్టాల్‌మెంట్ కట్టాలి. తన ఒక్కడి జీతంతో కుదరదు. పిల్లలు సరదా పడతుంటే తీసుకోవలసి వచ్చింది"

"దీంతో కలిపి మీ ఇంట్లో మూడు టూ వీలర్లు ఒక కారు నాలుగు బళ్ళు అయ్యాయా?"

సుధ తల ఊపింది.

నిట్టూర్చింది దేవకి. పొల్యూషన్‌ని కంట్రోల్ చేయడానికి వాహనాలు తక్కువ వాడండి అని ఒక పక్క మొత్తుకుంటున్నా ఇలా చదువుకున్న వాళ్ళు కూడా కుటుంబంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క వాహనం చొప్పున కొంటూ పోతే ఇక ఎవరికి చెప్పాలి?

వాతావరణ కాలుష్యానికి తమ బాధ్యత ఏమీ లేనట్లు- తమ సౌకర్యం, హోదాలే తమకు ముఖ్యం అనుకునే ఇలాంటి కుటుంబాలెన్నో...

చదువుకున్నవారి ఆలోచనా ధోరణే ఈ విధంగా ఉంటే ఇక చదువులేని వారి గురించి ఏం చెప్పాలి?

"మరి నువ్వేమిటి ఇలా తయారయ్యావు?"

"పని ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాను పిన్నీ! చాలా నీరసంగా ఉంటుంది. ఇల్లంతా ఎలా ఉంటోందో చూసావు కదా! ఏం చేయను? ఉదయం నాలుగింటికి లేచినా పని తెమలడం లేదు. ఎప్పుడూ పరుగే తప్ప నడక ఉండడం లేదు"

దేవకితో మాట్లాడుతూనే ఫ్రిజ్‌లో నుంచి కూరలు తీసింది.

అంతవరకూ నిఖిల్ గురించి ఆమె అడగకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే రాగానే ఒకసారి చూసింది.

"ఉదయం వచ్చేసరికి నిఖిల్‌కి హైఫీవరుంది..అలాంటి స్థితిలో వాడిని పరాయి వాళ్ళ దగ్గర

వదలడం ఏమిటే?"

"వాడికి ఉదయం టాబ్లెట్ వేసాను పిన్నీ! నేను ఒక్క రోజు మానేసినా లాస్ ఆఫ్ పే..అనవసరంగా ఐదు వందలు పోతాయి"

చకితురాలైంది దేవకి. జ్వరంతో పడి వున్న కొడుకు కన్నా ఐదు వందలు ముఖ్యం అన్పించాయా? ఏమౌతోంది వీళ్ళకి?

రాత్రి మాధవ్ వచ్చి పిన్నత్తగారిని చూసి గౌరవంగా పలకరించాడు. వారి పెళ్ళి దేవకి ద్వారా జరిగింది. కనుక వారు ఇరువురికీ దేవకి అంటే ప్రత్యేకమైన అభిమానం.

"గౌతమ్ బాగున్నాడా అత్తయ్యగారూ! జాబ్‌లో సెటిల్ అయ్యాడా?"

"ఆ! వాడికి నచ్చిన లైన్ అయినప్పుడు సమస్యేముంది? నువ్వేమిటి ఎప్పట్లా లేవు? మీకూ వర్క్ లోడ్ బాగా ఉందా?"


పేలవంగా నవ్వి ఊరుకున్నాడు. భార్యాభర్తలిద్దరూ ఇదివరకులా చలాకీగా లేకుండా ఏదో యాంత్రికంగా ఉన్నట్లు అన్పించింది దేవకికి.

రాత్రి భోజనాలయ్యాక ఇంటి బయట నడుస్తూ అడిగింది దేవకి.

"నువ్వు ఉద్యోగంలో చేరాక ఇదే మొదటిసారి నేను రావడం. నువ్వు జాబ్‌లో చేరి ఏడాదిన్నర అయింది అనుకుంటాను. అయినా చాలా మార్పులు వచ్చాయి మీ కుటుంబంలో. పైగా మాధవేంటి అలా డల్‌గా ఉన్నాడు? కాస్త పరధ్యానంగా కూడా కనిపించాడు"

కొద్దిక్షణాలు మౌనంగా ఉండిపోయింది సుధ.

"ఈ ఉద్యోగం కారణంగా..మా ఇద్దరి మధ్య గడిపే సమయం తక్కువ అయిపోతోంది పిన్నీ! ఇదివరకు మార్నింగ్ కాఫీతో పాటు ఓ గంటన్నర పాటు కూర్చుని ఇంటికి సంబంధించిన అన్ని విషయాలూ చర్చించుకునే వాళ్ళం. ఇప్పుడు నాక్కూడా టైమ్ అయిపోతుండడంతో కాఫీ ఇచ్చేసి నేను వెళ్ళిపోతాను. రాత్రి అలసి వచ్చాక ఇంక ఏం మాట్లాడుకునే ఓపిక ఉండదు. శని, ఆదివారాలు పెండింగ్ పనులు పూర్తి చేయాలి. ఈ మధ్య ఆఫీస్‌లో ఏవో ప్రాబ్లెమ్స్ ఉన్నాయని చెప్పాడు. నా హడావిడిలో ఉండి నేనూ మళ్ళీ నీ విషయం అడగలేదు. ఏమయిందో మరి"



చిన్నగా నిట్టూర్చింది దేవకి.

"అసలు నీకీ ఉద్యోగం ఎందుకే?"

"అదేమిటి పిన్నీ! సరదాపడి ఏదైనా కొనుక్కోవాలన్నా జీవితాంతం లెక్కలేసుకుంటూ ఎలా గడపడం? తోటి వాళ్ళంతా రకరకాల వస్తువులు కొనుక్కుంటూ ఉంటే ఈ పాత సామాను, పాత బళ్ళతో ఎన్నాళ్ళు గడపాలి? అంత ఖర్చు పెట్టి పెద్ద చదువులు చదువుకున్నది వంటింట్లో మగ్గడానికా? ఇన్నాళ్ళూ పిల్లలు చిన్న వాళ్ళని ఆగాను. ఇప్పుడు వాళ్ళకీ కాస్త జ్ఞానం వచ్చింది. ఇప్పుడైనా జీవితాన్ని ఎంజాయ్ చేయాలి కదా!"

"ఇదేనా ఎంజాయ్‌మెంటంటే?" అన్న ప్రశ్న నోటి చివరి వరకూ వచ్చినా ఆలోచించి వెనక్కి తీసుకుంది దేవకి.

దేవకి వారి దగ్గర్నుంచి బయల్దేరిన నెలరోజులకి ఓ రోజు సుధ ఏడుస్తూ ఫోన్ చేసింది ఉన్నఫళంగా రమ్మని.

హడావుడిగా దేవకి బయల్దేరి వెళ్ళేసరికి సోఫాలో శోకదేవతలా కూర్చుని ఉంది సుధ. ఎదురుగా వేరే సోఫాలో పాలిపోయిన ముఖంతో కూర్చుని ఉన్నాడు మాధవ్. చిన్నవాడు నిఖిల్ బిక్కమొహం వేసుకుని ఇద్దరినీ చూస్తున్నాడు.

దేవకిని చూడగానే చుట్టుకుపోయి ఏడ్చేసింది సుధ.

"పిన్నీ! ప్రియ చూడు ఎంతపని చేసిందో..ఎవడినో ప్రేమించిందట..చెప్పా చెయ్యకుండా ఉత్తరం రాసి పెట్టి వాడితో వెళ్ళిపోయింది"

జరిగినది వింటూనే హతాశురాలైంది దేవకి!

నిండా పదిహేడేళ్ళు లేవు. ఎంత పని చేసింది?

కుమిలి కుమిలి ఏడుస్తోంది సుధ.

"నేనేం చేయాలి పిన్నీ! ఎక్కడుందో తెలియదు. ఎలా ఉందో తెలియదు. తీసుకెళ్ళిన వాడెవడో తెలియదు. తల్చుకుంటే పిచ్చెక్కిపోతోంది. ఈ బాధ నేను భరించలేను. నేను చచ్చిపోతాను. ఈ నరకం నుంచి నాకు విముక్తి దొరుకుతుంది. అయ్యో...దాని తిండి తినడమే దానికి రాదు. అమ్మా నాన్నలని వదిలి ఎలా వెళ్ళిపోయింది? భగవంతుడా? నాకెందుకీ శిక్ష? దాన్ని నేను మళ్ళీ చూస్తానా? ఎక్కడుందో..ఏమిటో?"

నిఖిల్ తల్లి దగ్గరగా వచ్చి ఏడుపు ప్రారంభించాడు.

మాధవ్ శిలా విగ్రహంలా శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

దేవకి సుధ దగ్గర కూర్చుని తల మీద చేయి వేసింది.

"ముందు పోలీస్ కంప్లెయింట్ ఇచ్చి వాళ్ళ స్నేహితులందరితో మాట్లాడదాం. బెంగ-భయం పరిష్కారం చూపవు. నువ్వు కాస్త తేరుకుని కర్తవ్యం ఆలోచించు. అంత భయం అక్కర్లేదు. అది ఎదిగిన పిల్ల. మూర్ఖత్వంతో నిర్ణయం తీసుకున్నా ఆపదలో పడకుండా తనను తాను కాపాడుకోగలదు."

మాధవ్ వైపు జాలిగా చూసింది దేవకి.

ఒక పక్క పరువుకి దెబ్బ..మరో పక్క కూతురి క్షేమం గురించి భయం..

వాళ్ళని కని పెంచడమే పెద్దలు చేసిన పాపమా?

దానికేనా వారు ఇలాంటి శిక్షలు వేస్తున్నది? అనిపిస్తుంది ఒక్కోసారి.

"మాధవ్! ధైర్యంగా ఉండు. మనకి పరిచయాలకి తక్కువ లేదు. తొందర్లోనే మన పిల్ల మన దగ్గరుంటుంది. దాన్ని ట్రేస్ చేయడానికి మన ప్రయత్నాలు మనం చేద్దాం...పోలీస్ రిపోర్ట్ ఇచ్చావా?"

ఇచ్చానన్నట్లు తల ఊపాడు.

"సరే..దాని ఫ్రెండ్స్ ఒక్కొక్కరితో మాట్లాడుదాం. ఎక్కడో చోట మనకి క్లూ దొరుకుతుంది. సుధా! మన ద్వారకానాథ్ ఇక్కడే ఏదో ఏరియాలో సి.ఐ.గా ఉన్నాడు. నేను నెంబరు తెలుసుకుని మాట్లాడుతాను. డిపార్ట్‌మెంట్ వాళ్ళు చెప్తే వాళ్ళు తొందరగా చేస్తారు. నువ్వు లేచి తయారవు. మనం ఒక్కసారి వాడిని కలుద్దాం"

అతి భారంగా రోజున్నర గడిచింది. మాధవ్ సుధా ఇద్దరూ ప్రాణమున్న శవాల్లా మారిపోయారు. వారి చేత ఓ కప్పు కాఫీ త్రాగించడం కూడా దేవకికి చాలా కష్టమౌతోంది.

"నాకేం వద్దు పిన్నీ! ముందు దాని సంగతి తెలియనీ..ఏదో కాలేజీకి వెళ్తోంది వస్తోందనుకున్నామే గానీ దాని మనస్సులో కదిలే ఆలోచనలు-దాని పరిచయాలు...వీటి గురించి తెలుసుకునే అవకాశం రాలేదు"

"అవకాశం లేదా లేక సమయం లేదా?" చిన్నగా అడిగినా పదునుగా తగిలింది సుధకి ఆ మాట!

నిరుత్తరురాలైంది ఆమె. నిజమే అంత సమయం తమకి ఎక్కడుంది? పొద్దున్న లేచిన దగ్గర్నుంచి అక్కర్లేని విషయాల వెంట ఉరుకులూ, పరుగులూ పెట్టేస్తూ అలిసిపోతూ, అదే జీవితం అని భ్రమపడుతూ -

"వివాహమై పిల్లలు ఎదిగాక పెద్దలెవరూ మీకు మంచి చెడు చెప్పరు. ఎందుకంటే ఆపాటికి మీ మంచి చెడు మీకు తెలుస్తాయనే నమ్మకంతో. కానీ ఈనాటి పేరెంట్స్ చిన్న పిల్లలకన్నా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నారు ఏ కోణంలో నుంచి చూసినా.." ఆవేదన ధ్వనించింది దేవకి గొంతులో.

సుధ మౌనంగా ఉండిపోయింది.

లాలనగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంది దేవకి.

"సుధా! ప్రియ కంప్యూటర్ పాస్‌వర్డ్ నిఖిల్‌కి తెలుసు. వాడిని అడిగి నేను దాని మెయిల్ బాక్స్ లోనికి వెళ్ళాను. దాంతో విషయాలన్నీ అర్థం అయ్యాయి. ఆ అబ్బాయి ఫ్రెండ్స్ దొరికారు. దీని ఫ్రెండ్స్ దొరికారు. ఇరువురి స్నేహితుల్నీ లోపలేసి మెత్తగా రెండు తగిలిస్తే అసలు విషయాలన్నీ బయటపడ్డాయి. ఈ అబ్బాయి దొరికాడు. వాడి మీద కంప్లెయింట్ ఇచ్చి లోపలేయించి ఆ తండ్రికో ఫోన్ చేసి నీ కూతురిని తీసుకుని ద్వారకానాథ్ వస్తున్నాడు"

సుధ నమ్మలేనట్లు చూసింది.

"పిన్నీ! నిజంగా నిజంగా..నా తల్లి దొరికిందా? అది క్షేమంగా ఉందా? దానికేం కాలేదుగా? నా తల్లిని మళ్లీ నేను చూస్తానా?" ఆనందంతో పొంగిపోతూ దుఃఖం పట్టలేక బావురుమంది.

మరో గంటలో ద్వారకానాథ్ ప్రియను వెంట పెట్టుకొని వచ్చాడు.

రేగిన జుట్టు, వాడిపోయిన ముఖం, మాసి నలిగిన బట్టలతో ఉన్న ప్రియ తల్లిని చూసి ఏడుస్తూ వచ్చి అల్లుకుపోయింది.

మాధవ్‌ని చూసి ఇప్పుడేం అనవద్దన్నట్లు సైగ చేసింది దేవకి.

అంతా సద్దుమణిగి కథ సుఖాంతం అయినాక బ్యాగ్ సర్దుకొంది దేవకి.

"సుధా! నేను వెళ్తున్నాను. నీతో ఎన్నో మాట్లాడాలనుకున్నాను. కానీ ఇది సందర్భం కాదనిపించింది. అందుకే రాత్రి కూర్చుని ఉత్తరం రాసాను. నీకు తీరుబడిగా ఉన్నప్పుడు..కాదు..కాదు...కాస్తంత తీరిక చేసుకుని చదువు. చదివి నీ వివేకాన్ని ఉపయోగించి ఆలోచించు. విచక్షణ అలవరుచుకో. తప్పులు దిద్దుకునే అవకాశం జీవితం అన్నిసార్లూ ఇవ్వదు"

ఒక కవరు సుధ చేతిలో పెట్టి తమ ఊరికి బయల్దేరింది దేవకి. పినతల్లి మాటలు గుర్తుకి వస్తుంటే ఆ రాత్రి కవరు ఓపెన్ చేసింది సుధ.

"సుధా,


గతసారి మీ ఇంటికి వచ్చినప్పుడే మీలో వచ్చిన మార్పుని సారీ..నీలో కాదు మీ జీవనశైలిలో వచ్చిన మార్పుని చూసాను. కుటుంబానికీ పిల్లలకూ పనికిరాకుండా డబ్బు సంపాదన కోసం పరుగులు తీసే అనేక మంది భార్యాభర్తల్లాగే మీరు కూడా అదే మార్గాన్ని ఎంచుకోవడం నాకు బాధని కలిగించింది. దానికి ఒక కారణం విలాసాల సంఖ్య పెంచుకోవడం అయితే రెండవ కారణం-ఉద్యోగం చేయకపోతే చదివిన చదువు వృథా అన్న ఆలోచనా ధోరణి.

మన జీవనశైలిలో మనకి అవసరం లేని ఆకర్షణీయమైన వస్తువులు చాలా వేగంగా రోజుకో రకం వచ్చి మార్కెట్లో పడుతున్నాయి. వాటి ఆకర్షణకి లోబడి అవసరం లేకున్నా వాటిని పొందాలని మనం తహతహలాడ్తున్నాము. ఆ కోరికలు తీర్చుకోవడానికి మనకి ఉన్న ఒకే ఒక మార్గం ఉద్యోగం.. సంపాదన.

అవి మనలని ఎంత బలంగా లాగుతున్నాయంటే...అనుబంధాలు -కుటుంబమూ, పిల్లల సంక్షరణ, వారి పెంపకం అన్నీ కూడా సెకండరీ అయిపోతున్నాయి. సంపాదన ఒక్కటే పరమావధిగా అన్పిస్తున్నది.

ఫలితం- కుటుంబాల్లో డబ్బు తప్ప ఇంకేమీ ఉండడం లేదు. పిల్లలతో సమయం గడపలేని తల్లిదండ్రులు ఆ గిల్టీ కాన్షస్‌నెస్‌ని కప్పిపుచ్చుకోవడానికి వారిపైన డబ్బు వెదజల్లుతున్నారు.

బ్రాండెడ్ బట్టలు, విదేశీ బొమ్మలు, ఖరీదైన బళ్ళు, అందమైన సెల్‌ఫోన్లు ఒకటేమిటి వారడిగినదే తడవు వారికి అందిస్తూ వారికి



## సరికొత్త సంగీత!

సంగీత చూడ్డానికి బావున్నా ఎందుకోగానీ మంచి ఆఫర్లు రావడం లేదామెకి. తెలుగులో కాస్త అటూ ఇటూగా వున్నా తమిళంలో మాత్రం సంగీతకి చాన్సులు వస్తున్నాయి. ఇటీవల ఆమె నటించిన తమిళ సినిమా 'ధనం'లో గ్లామరస్‌గా దర్శనమిచ్చిన సంగీత ఇదే సమయంలో తన గ్లామర్‌ని మరింత పెంచుకునే ప్రయత్నాల్లో వుందని ఆమె సన్నిహితుల ఉవాచ. బరువు తగ్గించుకుని మరింత స్లిమ్‌గా మారడమే కాకుండా, స్కిన్ ట్రీట్‌మెంటు కూడా తీసుకుని మరింత ఆకర్షణీయంగా తెరపై దర్శనమిచ్చి కెరీర్‌ని బిజీ చేసుకోవాలనే సన్నాహాల్లో తెగ బిజీగా వుందిట. ఆల్‌ది బెస్ట్.

విలాసాలు అలవాటు చేస్తూ, మరోపక్క సొసైటీలో తమ హోదా చాటుకొంటున్నారు.

ఇదా అమ్మా! విద్యావంతులైన తల్లిదండ్రులుగా మీరు ఆలోచించాల్సిన పద్ధతి? ఒక్కసారి కూడా మీ వివేకం మీకు చెప్పలేదా మీరు చేస్తున్నది తప్పని? సొసైటీలో మీ స్టేటస్ ఏమిటో చాటుకోవడానికి మీరు పిల్లలకి చేస్తున్న అలవాట్లు రేపు వారు కూడా సంపాదన వెంబడి పరుగులు తీసేలా చేయదా?

అదలా ఉంచు- పిల్లాడు పుట్టినరోజుకి కంప్యూటర్ బహుమతిగా అడిగితే మురిసిపోతూ కొనిచ్చేసి తృప్తి పడిపోయారే తప్ప ఆ కంప్యూటర్‌ని వాళ్ళు ఏ విధంగా వాడుకుంటున్నారో మీ ఇద్దరిలో ఒక్కరైనా ఏనాడైనా గమనించారా? ఎలా గమనిస్తారు? మీ దగ్గర సమయం ఉంటేగా? ఆ కంప్యూటర్ మెయిల్ ద్వారా పరిచయమై కమ్యూనికేషన్ పెట్టుకుని ఆ కమ్యూనికేషన్‌నే ప్రేమగా భావించుకుని ఇద్దరూ కలిసి వెళ్ళిపోదామనుకున్నారు నీ కూతురూ, దాని బాయ్‌ఫ్రెండ్.

## గ్లామరస్ మాధురి

ఐదేళ్ల గ్యాప్ తర్వాత 'ఆజా నచ్‌లే' సినిమాతో తిరిగి తెరపైకి వచ్చిన మాధురీ దీక్షిత్‌లో అంతగా చెప్పుకోదగిన మార్పు ఏమీ లేదనిపిస్తుంది. అప్పట్లో వున్న స్లిమ్ అండ్ ట్రిమ్ మాధురిగానే ఆమె కనిపిస్తోంది. నలభైల్లోకి వచ్చేసినా ఇంకా గ్లామరస్‌గానే వుండడంలో రహస్యమేంటి అని ఆమెని అడిగితే- 'ప్రత్యేకంగా ఏమీ లేదు. ప్రతి రోజూ నాకంటూ ఓ గంట కచ్చితంగా కేటాయించుకుని విశ్రాంతి తీసుకోవడం, వారంలో కనీసం రెండు రోజులు నా పిల్లలు, భర్తతో సరదాగా గడిపాకే షూటింగ్ మిగతా నాలుగు రోజులు కేటాయించడం అంతే' అంటుంది మాధురి.

పిల్లలు కంప్యూటర్‌తో కేవలం ఆటలాడుకుంటారనే భ్రమలో ఉండే తల్లిదండ్రులకి ఇదో చెంపపెట్టు కాదా! అలాగే మన పిల్లలు ఇంటర్నెట్‌లోకి వెళ్ళి ఏమేం చేస్తున్నారో తెలుసా?

చూడు సుధా! పిల్లల్ని కనేది- మీరు ఆ పనిని సమర్థులని సమాజంలో నిరూపించుకోవడానికి కాదు!

మీ సౌకర్యాలు, విలాసాలే మీకు ముఖ్యం అయినప్పుడు మీ భార్యాభర్తలిద్దరూ పోటీపడి సంపాదన కోసం పరుగులు తీయండి. ఎవ్వరూ కాదనలేదు. కానీ అలాంటప్పుడు పిల్లల్ని మాత్రం కనకండి.

వాళ్ళ ఖర్మానికి వాళ్ళని వదిలేసి- వారెలా తయారవుతున్నారో పట్టించుకోకుండా ఉంటూ రేపు వారు ఎదిగాక ఎలాంటి కట్టుబాట్లూ క్రమశిక్షణా లేకుండా అనేకమైన చెడు అలవాట్లకి లోనై వెధవల్లా తయారు చేసి వారిని సమాజం మీదకి వదిలే హక్కు మీకు లేదు.



పిల్లలకి సమయం ఇచ్చి సక్రమంగా పెంచడం చేతనైతేనే కనండి. మీ చేతుల్లో ఉన్నది మీ పిల్లలు మాత్రమే కాదు-దేశ భవిత కూడా.

మీ సంపాదన వారి భవిష్యత్తు కోసమే కదా అనే వెధవ డైలాగు చెప్పొద్దు. వారి భవిష్యత్తుని తీర్చిదిద్దేది డబ్బొక్కటే కాదన్న వాస్తవాన్ని ముందు మీరు గ్రహించండి.

వర్తమానంలో వారసులు సరైన వ్యక్తులుగా తయారవుతున్నారా లేదా అనేది చూసుకోలేని మీరు వారి భవిష్యత్తు గురించి ఏం ఆలోచిస్తారు.

నా మాటలు చాలా పరుషంగా ఉన్నాయి కదూ! మాలాంటి పేరెంట్స్ దృష్టిలో మీరు వారి భవితకి బంగారు బాటలు వేస్తున్నారు. మీరు చాలా వివేకంగా ఆలోచిస్తున్నారు- చాలామందిని కన్సల్ట్ చేస్తున్నారు. ట్రెండ్‌ని బట్టి వారు చదవాల్సింది నిర్ణయిస్తున్నారు. దాని కోసం లక్షలు వెచ్చిస్తున్నారు. చివరలో మీ భుజాలు మీరే తట్టేసుకుంటున్నారు. తల్లిదండ్రులుగా ఇంతకన్నా ఇంకెవరూ ఏమీ చేయరని.

ఒక్కమాటలో చెప్పాలంటే వారు ఎదిగిన తరువాత డబ్బు సంపాదించే యంత్రాలుగా వారిని మీ మీ నైపుణ్యాన్ని బట్టి తయారుచేస్తున్నారే తప్ప మనుష్యులుగా తయారవడానికి ఎమోషనల్ యాస్పెక్ట్‌లా వారి కోసం మీరేం చేస్తున్నారు? ఒక్కసారి ఈ ప్రశ్న నిన్న నువ్వు వేసుకో. ఏమీ చేయడం లేదు.

మీరే కాదు ఇలా సంపాదన కోసం భార్యాభర్తలిద్దరూ పరుగులు పెట్టే ఏ సంసారంలోనూ పెద్దలకీ పిల్లలకీ మధ్య ఎలాంటి అవగాహనా ఉండదు. ఎందుకంటే అవగాహనా, ఆత్మీయత పెంపొందడానికి కావలసింది డబ్బు కాదు- సమయం!

జీవితంలో ఏది పోగొట్టుకుని దేన్ని పొందుతున్నారో తెలుసుకోవాలి సుధా!

మాధవ్ సంపాదనతో హాయిగా బ్రతగ్గలరు మీరు. అలాంటిది కోరికలు పెంచుకొని నువ్వు కూడా సంపాదనలో పడ్డావు.

తోటకి యజమాని ఎక్కడున్నా ఫర్వాలేదు. సంరక్షంచే తోటమాలి దూరమైతే వెంటనే మొక్కలన్నీ వాడిపోయి ఒకనాటికి అది ఎడారిలా తయారవుతుంది. సంసార వనాన్ని సంరక్షించేది స్త్రీ.

ఆడంబరాలనో ఆర్థిక స్వాతంత్ర్యమనో ఇల్లాలు కూడా సంపాదనలో పడితే ఆ కుటుంబం అస్తవ్యస్తమవుతుంది. అదీ ఎదుగుతున్న పిల్లలుంటే వారికి తల్లిదండ్రుల ఆలనాపాలనా లేకపోతే అది అనేక రకాల విపరీత పరిమాణాలకు దారి తీస్తుంది. ఇదిగో..ఇప్పుడయినట్లే.

సుధా బాగా ఆలోచించమ్మా! నీ పిల్లలు ఇప్పుడున్న వయస్సులో వారికి నీ తోడు, నీ సాంగత్యం చాలా అవసరం. ఎదుగుతున్న ఆడపిల్ల మనసులో ఎన్నో ఇబ్బందులుంటాయి. ఎవరితో పంచుకొంటుంది?

తల్లే స్నేహితురాలు కావాలి. అలాగే బయట ప్రపంచానికి చేరువ అవుతున్న కొడుకు పోకడలు ఏ విధంగా ఉన్నాయో నువ్వే ఓ కంట గమనించాలి. చెడుమార్గాలు వారిని ఆకర్షించముందే అదెందుకు చెడో సున్నితంగా వారికి తెలియచెప్పాలి.

ఇవన్నీ మానేసి నాలుగు డబ్బుల కోసం జీవితాలని యాంత్రికంగా మార్చుకోకండి. మాధవ్‌కి కూడా కొన్ని సమయాల్లో నీతోడు అవసరం.

పక్కవాళ్ళకి మీ హోదా ఏమిటో నిరూపించుకోవడానికి మీ కుటుంబాన్ని ఇంతలా అస్తవ్యస్తం చేసుకోవలసిన అవసరం ఉందా?

భార్యగా, గృహిణిగా, తల్లిగా ఉండడంలో చిన్నతనం ఏమీ లేదు. అంతమాత్రాన నీ చదువు వృథా అయిపోదు. నీ పిల్లలకి నువ్విచ్చే సంస్కారాల రూపంలో అది వికసిస్తుంది. ఆలోచించు

ప్రేమతో
మీ పిన్ని
దేవకి"